క్లుప్తంగా

వ్యాసరచన పోటీల్లో విద్యార్థినికి ప్రథమ బహుమతి



యాస్మిన్‌కు బహుమతి ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

మిర్యాలగూడ అర్బన్ : పౌర సమాజ వేదిక, జనగణమన అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పట్టణానికి చెందిన కేఎన్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎండీ యాస్మిన్ ప్రథమ బహుమతి పొందినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'ప్రస్తుత భారత దేశంలో రాజ్యాంగ విలువల పరిస్థితి ప్రజల కర్తవ్యం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్ విద్యార్థిని యాస్మిన్‌కు ప్రశంస పాత్రంతో పాటు రూ.10వేల నగదు బహుమతి అందజేసినట్లు తెలిపారు. ఆ విద్యార్థినిని ఆ కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల జనగణమన అభియాన్ ఇన్‌చార్జ్ ఎస్ సునంద, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

గురుకుల డిగ్రీలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

నాగార్జునసాగర్ : తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని బీసీ గురుకులం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్రచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్12వరకు దరఖాస్తులకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసినవారు ఈ ప్రవేశ పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

సిద్దప్ప వరకవికి నివాళి



వరకవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో సిద్దప్ప వరకవి వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల్లికంటి వెంకటయ్య, నాయకులు సత్యనారాయణ, అంజయ్య, మురళియాదవ్, సురేష్, రవి, కిరణ్ పాల్గొన్నారు.

మానిక్యాలదేవికి మందగంప సమర్పణ

నిడమనూరు : మండలంలోని ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతరలో భాగంగా శనివారం రాత్రి ఎర్రబెల్లికి చెందిన యాదవులు మందగంపను మానిక్యాలదేవికి సమర్పించారు. ఆదివారం రాత్రి తల్లిగంపను సమర్పిస్తారు. అదే రాత్రి 2గంటలకు (తెల్లవారితే సోమవారం) లింగమంతులస్వామి-మానిక్యాలదేవి కల్యాణోత్సవం నిర్వహిస్తారు.

'ఐఎన్‌టీయూసీతో సైదులుకు సంబంధం లేదు'



మాట్లాడుతున్న సోమయ్య

నల్లగొండ టౌన్: నల్లగొండ జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా ప్రకటించుకున్న వడ్డెపోయిన సైదులుకు సంఘంతో ఎలాంటి సంబంధం లేదని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సంజీవరెడ్డి ప్రకటించిన కమిటీ నిజమైందని, రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించుకున్న మురహరికి ఐఎన్‌టీయూతో సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇతర పార్టీ నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్‌టీయూసీ పేరుతో ప్రకటనలు చేస్తున్నారని ఖండించారు. అలాంటి తప్పుడు ప్రకటనలు చేసే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, సుంకిశాల వెంకన్న, నర్సిరెడ్డి, షరీఫ్, బీరయ్య, నాగరాజు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ టూటౌన్: బీజేపీ యువ మోర్చా జిల్లా నూతన కమిటీని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ శనివారం ఒక ప్రకటనలో ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆరుగురు, ప్రధాన కార్యదర్శులుగా ముగ్గురు, జిల్లా కార్యదర్శులుగా ఆరుగురు, స్పోక్స్‌పర్సన్‌లుగా ఇద్దరిని నియమించారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

దేవరకొండ : నేటి యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థి సమస్యలపై ఉద్యమించాలని విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ నూనె సురేష్ అన్నారు. శనివారం దేవరకొండలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం నేటి యువత ముందుండి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, హరి, కళ్యాణ్, వెంకటేష్, సాయి పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి భగత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, మైనొద్దీన్, తూం బుచ్చిరెడ్డి, వెంకటయ్య, రామస్వామి, మల్లేష్ ఉన్నార.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం దేవరకొండ పట్టణంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అర్జున్, తరుణ్, బదేవేందర్, అవినాష్, గణేష్, తదితరులున్నారు.

మిర్యాలగూడ అర్బన్ : స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతిని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ముడావత్ రవినాయక్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగేందర్, జగన్, వీరన్న, శ్రీకాంత్, కవిత, ప్రసన్న, నాగపుష్ప, రాల్యాణి, భూమిక, కావ్య, స్పందన తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ అర్బన్ : భగత్ సింగ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో..

ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పవన్, సుజెందర్, హరీష్, సందీప్, నాని, అజయ్, రాఘవ తదితరులున్నారు.

డిండి : మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు ఎనమల నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు వినయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో నాయక్, హన్మంతు, మహిముద్, వెంకటేష్, అంజి, జంగయ్య పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

హాలియా : దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురులు త్యాగాలు మరువలేనివని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి మంచికంటి మధుసూధన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మేదరి దేవేందర్, జిల్లా నాయకులు కన్మంతరెడ్డి జైపాల్‌రెడ్డి, తిరుమలగిరి మండల అధ్యక్షుడు మొక్క పరుశురామ్ గౌడ్, పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి నరందాస్ దుర్గాప్రసాద్, డాక్టర్ కత్తి కోటిరెడ్డి పాల్గొన్నారు.



దేవరకొండ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..



హాలియా : రాజ్‌గుర్, సుఖదేవ్, భగత్ సింగ్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తెలంగాణ సంస్కృతికి ప్రతీక జాతరలు

వేములపల్లి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు జాతరలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా కబడ్డీ, కోలాట పోటీలను డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహసంబంధాలు మెరుగుపడుతాయన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. జాతరకు ఇతర ప్రాంతాలనుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, టీపీసీసీ మెంబర్ కృష్ణయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, ఆలయ ఛైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు లొండ కలమ్మ, పెరుమాళ్ల జోజి, కొండా వెంకన్న, వాకిటి భిక్షం, ముత్యాల యుగంధర్, మాజీ సర్పంచ్ వల్లంపట్ల రూన్స్‌ప్రవీణ్, పిల్లల సందీప్, పెరుమాళ్ల నగేష్, ఎల్లపల్లి వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్ : పెద్దవూరకు సమీపంలో శుక్రవారం రాత్రి నాయినివానికుంట స్టేజీ వద్ద ట్రాక్టర్ ట్రాలీని బైకు ఢీకొనడంతో మృతిచెందిన సూకం అఖిల్, పల్లవోలు కార్తీక్‌ల మృతదేహాలను పోస్టుమార్టం కోసం స్థానిక కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించారు. వీరిరువురు నందికొండ వాసులు. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి శనివారం ఆస్పత్రిలో ఇరువురు యువకుల మృతదేహాలను సందర్శించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట శంకర్, నాగరాజు, చిన్ని, బాలాజీ, మోహన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

మార్కెట్ భవన నిర్మాణ పనుల పరిశీలన

నందికొండ హిల్‌కాలనీలో సుమారు రూ.2కోట్లతో నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ భవనాలను స్థానిక ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. గత ప్రభుత్వం సాగర్ కాలనీలను నందికొండగా నామకరణం చేసి మున్సిపాలిటీ చేసింది. హిల్ కాలనీ, పైలాన్‌కాలనీల్లో సీసీరోడ్లతో పాటు, వైకుంఠధామం, పైలాన్‌బస్టాండు మరమ్మతులు, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ తదితర పనులకు నిధులు మంజూరు చేసింది. ఆ పనులు ప్రస్తుతం నడుస్తున్నాయి. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి



అంబేడ్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ లిస్ట్‌ను ఆర్డీఓకు అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో యువత పాత్ర కీలకమని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం పట్టణంలో నూతనంగా ఏర్పడిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం స్టీరింగ్ కమిటీ ఆర్డీఓ శ్రీనివాస్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మిర్యాలగూడ యువత చాలా చైతన్యవంతులని, ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం ఆ సంఘం నాయకులు పట్టణ కమిటీ లిస్ట్‌ను ఆర్డీఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు దైద సత్యం, కత్తుల సూర్యనారాయణ, ఉబ్బెపల్లి కాశయ్య, కొమ్రరాజు వెంకన్న, కోడిరెక్క శౌరి, కోట విజయ్‌కుమార్, పి.కుమారి, రేపూరి ప్రతాప్, కోడిరెక్క మట్టయ్య, దైద శ్రీనివాస్, పోలెపాక సురేందర్, జొన్నపాల శ్రీనివాస్, నందిపాటి నరేష్, మర్రి జోజి, అశోక్, శంకర్ పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచేలా కృషిచేయాలి

మిర్యాలగూడ టౌన్ : పోలింగ్ శాతం పెంచేందుకు బీఎల్ఓలు, మెప్మాలు, ఆర్‌పీలు కృషిచేయాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై. కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని 75వ పోలింగ్ బూత్‌లో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 'క్రమబద్ధమైన ఓటరు విద్య' అనే కార్యక్రమంపై మహిళా సంఘాలు, మెప్మా, ఆర్‌పీలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీలోని 75వ పోలింగ్ బూత్‌లో ఓటుశాతం చాలా తక్కువగా నమోదైందన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో మెప్మా డీఎంపీ కె. శివాజీ, మెప్మా టీఎంసీ పోతేపాక బక్కయ్య, సీఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లుతో పాటు ఆర్‌పీలు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న మెప్మా పీడీ కరుణాకర్

సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

హాలియా : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సమతుల ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్‌లో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, టీచర్లు మహేశ్వరీ, అంగన్‌వాడీ టీర్ ఫర్జానా, హెల్పర్ మంగమ్మ, మహిళలు, పిల్లలు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : చిరుధాన్యాల ఆహారాన్ని తప్పక తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. శనివారం పట్టణంలోని సీతారాంపురం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పోషకాహారంతో కూడిన వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు షాహీన్, షబానా, విజయ, చంద్రకళ, నాగమణి, మినాక్షి తదితరులున్నారు. అలాగే ర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చిల్లాపురం సెక్టార్ పరిధిలోని కూరియతండలో శనివారం జరిగిన పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో మమత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నజీమా బేగం, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ టి. కవిత, అంగన్‌వాడీ టీచర్లు నీలా, నాగలక్ష్మి, పద్మ, బుజ్జి, మల్లేశ్వరమ్మ, ధనలక్ష్మి, సునిత, అన్నపూర్ణ, భవానీ, సైదమ్మ, మంగతిలతో పాటు గర్భిణులు,, బాలింతలు తదితరులున్నారు.



మిర్యాలగూడ టౌన్: పోషకాలతో తయారు చేసిన వంటలను ప్రదర్శిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



మాడుగులపల్లి : పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

గర్భిణులు బలవర్థక ఆహారం తీసుకోవాలి

మాడుగులపల్లి : గర్భిణులు, బాలింతలు బలవర్థక ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రజిని, నాగమణి సూచించారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని కొత్తగూడెం గ్రామంలో శనివారం పౌష్టికాహారంపై గ్రామస్తులకు వారు అవగాహన కల్పించారు. నిత్యం చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని, వీటిలో పోషక విలువలు, పీచు పదార్థం అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ రమణి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : జలవనరులను కలుషితం చేయొద్దని మండల వైద్యాధికారి ఉపేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షపు నీటిని అధా చేసుకోవాలని, నీటి వనరులను కాపాడుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీకి నార్మల్ డెలవరి కావాలంటే రక్తహీనతకు గురి కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణిలతో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, హెల్పర్లు ఉన్నారు.

డిండి : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం వారోత్సవాలు శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులు పోషక విలువలపై అంగన్‌వాడీ టీచర్ బల్ముల చంద్రకళ అవగాహన కల్పించారు.

చిరుధాన్యాలు అధికంగా తీసుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పోషకాలు ఎక్కువగా ఉండే చిరుధాన్యాలను గర్భిణులను అధికంగా తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పోషణ్ అభియాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, ఏఈఓ జానకిరాములు, సూపర్‌వైజర్ నాగమణి, అనిత, కళావతి, ఝాన్సీరాణి, పుష్ప, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణసంకటంగా సుందరీకరణ పనులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో గత ప్రభుత్వం పట్టణ సుందరీకరణ పేరుతో చేపట్టిన పనులు ప్రజలకు ప్రాణసంకటంగా మారాయని సామాజిక కార్యకర్త, తెలంగాణ మట్టి మనిషి వేనెపల్లి పాండు రంగారావు ఆరోపించారు. శనివారం ఈదులగూడ, రాజీవ్‌చౌరస్తా, తడకమళ్ల , రామచంద్రగూడం జంక్షన్‌లో చేపట్టిన పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా నాటి ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అత్యుత్సాహంతో అధికారులు గుడ్డిగా చేపట్టిన పనుల్లో రూ.కోట్లలో ప్రజాధనం దుర్వినియోగం అయినట్లు ఆయన ఆరోపించారు. వై జంక్షన్‌లో యూటర్న్ నిర్మించాల్సి ఉండగా అడ్డదిడ్డ డిజైన్లతో వలయాకారాలు ఏర్పాటు చేశారని దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైవేలను, సర్వీస్‌రోడ్డును ఆక్రమించి చేపట్టిన కట్టడాలు ప్రజల ప్రాణాల మీదగకు తెస్తున్నాయని చెప్పారు. ప్రజలకు ఉపయోగం లేని కట్టడాలు కూల్చి వేసి జరిగిన నష్టాన్ని సంబదిత శాఖ అధికారుల నుండి వసూలు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని (33/11) కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఆదివారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మణిదీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుక్కడం, దాచారం, మాడుగుపల్లి, ఇందుగుల, చెరుపల్లి గ్రామాల్లో వ్యవసాయ ఫీడర్లకు, మండల కేంద్రంలో ఇళ్లకు సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అడవిదేవులపల్లిలో..

మండలంలోని ఉల్సాయిపాలెం 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం, సత్రశాల, ఉల్సాయిపాలెం, బంగారిగడ్డ, ఇంద్రానగర్, తాటిచెట్టుతండా, చాంప్లాతండా, వస్రాంతండా, హామతండా గ్రామాలకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

త్రిపురారం : వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య, ఎంపీడీఓ సత్యప్రభ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ అవిరెడ్ల మట్టయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలకు నియమించబడ్డ ప్రత్యేక అధికారులు పాలనపై దృష్టి సారిస్తు, ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటు అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రత్యేక అధికారులకు పాలనలో ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులకు తెలియజేయాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ధనావత్ భారతీ భాస్కర్ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాధారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ గాజుల ప్రమీలా మండల అధికారులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య

రూ.2లక్షల విలువైన సామగ్రి అందజేత

పెద్దవూర : మండలంలోని పిన్నవూర గ్రామానికి చెందిన ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి తన తండ్రి తేరా వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ.2లక్షల విలువైన టెంట్, వంట సామగ్రిని గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా దాత బాబాయ్ తుకారాంరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో చిన్నపాటి ఫంక్షన్‌లకు సైతం సుదూర ప్రాంతాలకు వెళ్లి టెంట్‌లు, వంట సామగ్రి వ్యయ ప్రయాసాలకు ఓడ్చి తెచ్చుకుంటున్నారన్నారు. దాత తరుపున సామగ్రిని అందించిన వారిని గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, బుచ్చిరెడ్డి, మేఘశ్యాంరెడ్డి, కిరణ్‌కుమార్, ఆంజనేయులు, వెంకన్న, కిషన్ పాల్గొన్నారు.



సామగ్రిని అందజేస్తున్న తుకారాంరెడ్డి

అక్రమ నియామకాలపై విచారణ చేపట్టాలని వినతి



బీసీ గురుకుల సెక్రటరీకి వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకులాల్లో చేపట్టిన అక్రమ నియామకాలపై విచారణ చేపట్టాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ గురుకులాల సెక్రటరీ సైదులుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఎలాంటి నోటిఫికేషన్, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు లేకుండా 20మంది ల్యాబ్ అసిస్టెంట్లుగా, కంప్యూటర్ అసిస్టెంట్లుగా నియమించారని, వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. సెక్రటరీ బదిలీ అయిన తరువాత సుమారు 20మంది పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రాకేష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు శివనాయక్ తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

హాలియా : సర్ సీవీ రామన్ రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ ఫలితాల్లో స్థానిక వీఎస్ఆర్ హైస్కూల్ విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శివర్ల వెంకటయ్య శనివారం తెలిపారు. సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సర్ సీవీ రామన్ టాలెంట్ టెస్టులో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు దాసరి రామాంజనేయులు (9వ తరగతి) రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించగా జిల్లా స్థాయిలో విద్యార్థులు ఎస్‌కె రీనా, మానస, ఎస్ కీర్తన, నవ్యశ్రీ, సింధు, లోహిత్‌రెడ్డి, మణిశ్వర్, సాత్విక్, నందిత, దీక్షిత, కోమలి, మణిదీప్, శిరీష ర్యాంకులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు సునీల్‌కుమార్, సాయికుమార్ రెడ్డి, జానయ్య, సాయికుమార్, నగేష్, అశ్విని అభినందించారు.